భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

ముత్యాలమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: మండలంలోని చిన్ననాగారం ముత్యాలమ్మ టెంపుల్ కళావేదిక వద్ద ముత్యాలమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాగణపతి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైరు శ్రీనివాస్ గౌడ్, రజిత దంపతులు, వారి కూతురు సోనీలు బుధవారం మహాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

అంతకుముందు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీ మహాగణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.